మతసామరస్యానికి ప్రతీకగా వేడుకలు

- మాజీ మంత్రి నిరంజన్‌రెడ్డి
- బీఆర్ఎస్ కార్యాలయంలో క్రిస్మస్ వేడుకలు

బీఆర్ఎస్ కార్యాలయంలో క్రిస్మస్ వేడుకల్లో కేక్ కట్టు చేసి శుభాకాంక్షలు తెలుపుతున్న మాజీ మంత్రి నిరంజన్‌రెడ్డి

వనపర్తి, డిసెంబర్ 25: కేసీఆర్ ప్రభుత్వ హయాంలో మతసామరస్యానికి ప్రతీకగా పండుగలు నిర్వహించినట్లు మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి పేర్కొన్నారు. సోమవారం పట్టణంలోని బీఆర్ఎస్ జిల్లా కార్యాలయంలో నిర్వహించిన క్రిస్మస్ వేడుకల్లో ఆయన పాల్గొని కేక్‌కట్‌చేసి క్రైస్తవులకు పండుగ శుభాకాంక్షలు తెలిపారు. అంతకుముందు ఫాస్టర్ సీవెన్ ప్రకాశ్, పరంజ్యోతి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అలాగే ఖిల్లాఘనపురం మండలానికి చెందిన బీఆర్ఎస్ నాయకుడు లక్ష్మయ్య ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతిచెందాడు. పార్టీ నుంచి మంజూరైన రూ.2లక్షల బీమా చెక్కును ఆయన భార్య ప్రమీలకు అందజేశారు. కార్యక్రమంలో జెడ్పీ చైర్మన్ లోకనాథ్‌రెడ్డి, లక్ష్మయ్య, ఘనపురం ఎంపీపీ కృష్ణనాయక్,జెడ్పీ టీసీ రఘుపతిరెడ్డి, బీఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

నాగం తిరుపతిరెడ్డి జన్మదిన వేడుకలో..

గోపాల్‌పేట, డిసెంబర్ 25 : రేవల్లి మండలంలోని నాగపూర్ గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకుడు నాగం తిరుపతిరెడ్డి జన్మదిన వేడుకలు సోమవారం హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో నిర్వహించారు. వేడుకల్లో మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి ఆయన సతీమణి వాసంతి, పార్లమెంట్ మాజీ సభ్యుడు రావుల చంద్రశేఖర్‌రెడ్డి పాల్గొని నాగం తిరుపతిరెడ్డి దంపతులతో కేక్ కట్‌చేయించి శుభాకాంక్షలు తెలిపారు. ఈసందర్భంగా నాగం తిరుపతిరెడ్డి రూపొందించిన నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరించి. తిరుపతిరెడ్డి వ్యా పారంలోలాగా రాజకీయాల్లో కూడా ఎదగాలని ఆకాంక్షించారు.

పెండింగ్ కేసులను త్వరగా పరిష్కరించాలి

- వనపర్తి ఎస్పీ రక్షిత కే మూర్తి

వనపర్తి టౌన్, డిసెంబర్ 25: పెండింగ్‌లో ఉన్న కేసులను సత్వరమే పరిష్కరించాలని ఎస్పీ రక్షిత కే మూర్తి అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని ఎస్పీ కార్యాలయంలో పోలీస్ అధికారులతో నెలవారీ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్ల వారిగా పెండింగ్ కేసుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఫిర్యాదులిచ్చేందుకు వచ్చే ప్రతి ఒక్కరితో మర్యాదపూర్వకంగా వ్యవహరించాలని , పెండింగ్‌లో ఉన్న కేసుల పరిష్కారానికి న్యాయాధికారుల సమన్వయంతో నేరస్తులకు శిక్ష పడేలా చూడాలన్నారు. పోక్సో, ఎస్సీ,ఎస్టీ, గ్రీవెన్స్ కేసులను త్వరితగతిన విచారించి చార్జీషీట్ వేయాలన్నారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగించే ప్రదేశాలను హాట్‌స్పాట్‌గా గుర్తించి ఫైండ్ బుక్‌ను ఏర్పాటు చేయాలన్నారు. పట్టణాలు, గ్రామాల్లో సీసీ కెమెరాల ఏర్పాటు పనితీరు పర్యవేక్షించాలని, సీసీ కెమెరాలను మరింత పెంచాలని సూచించారు. సైబర్ నేరాలపై ప్రజలకు అవగాహన పెంపొందించాలన్నారు. జిల్లాలో గంజాయి, డ్రగ్స్ వాటిపై నిఘా పెంచాలని సూచించారు. సమావేశంలో అదనపు ఎస్పీ రామదాస్ తేజావత్, సీఐ మహేశ్, రవిపాల్,శ్రీని వాస్,జ లంధర్‌రెడ్డి, సీఐలు, ఎస్సైలు పాల్గొన్నారు.

గ్వాలియర్‌కు తరలిన హాకీ జట్టు

గ్వాలియర్‌కుబ యల్దేరివెళ్తున్న క్రీడాకారులు

వనపర్తి టౌన్, డిసెంబర్ 25: మధ్యప్రదేశ్‌లోని గ్వాలియర్‌లో ఈ నెల 28 నుంచి జనవరి 1 వరకు జరుగనున్న జాతీయస్థాయి హాకీ టోర్నమెంట్‌కు సోమవారం మహబూబ్‌నగర్ జిల్లా జట్టు తరలి వెళ్లింది. ఈసందర్భంగా ఎస్జీఎఫ్ కార్యదర్శి సురేందర్‌రెడ్డి మహబూబ్‌నగర్ రైల్వే స్టేషన్‌లో అండర్-17 బాలుర జట్టు క్రీడాకారులను అభినందించి పోటీల్లో ప్రతిభ చాటి రాష్ట్రానికి పేరు ప్రతిష్టలు తీసుకురావాలని సూచించారు. కార్యక్రమంలో వ్యాయామ ఉపాధ్యాయులు నందిమల్ల తిరుపతి, సీనియర్ క్రీడాకారులు ఆదిత్య, వర్మ, సుధీర్, నరేశ్ తదితరులు ఉన్నారు.

కరాటే పోటీల్లో కొత్తకోట విద్యార్థుల ప్రతిభ

కొత్తకోట, డిసెంబర్ 25: వనపర్తి జిల్లా కేంద్రంలోని దాచ లక్ష్మయ్య ఫంక్షన్‌హాల్‌లో సోమవారం నిర్వహించిన ఇంటర్ స్టేట్ ఓపెన్ కరాటే చాంపియన్ షిప్ పోటీల్లో కొత్తకోట పట్టణానికి చెందిన గాడ్స్ ఆన్ వారియర్స్ షోటోఖాన్ అకాడమీ విద్యార్థులు ప్రతిభను కనబర్చి బంగారు, వెండి పతకాలు సాధించినట్లు క్లబ్ ఫౌండర్ ఎస్‌కె. నబీ తెలిపారు. వెపన్ విభాగంలో హఫీజ్, లస్య బంగారు పతకాలు, కుమితే విభాగంలో భానుచారి, యోగీశ్వరి, లక్ష్మీకాంత్‌రెడ్డి బంగారు పతకాలు, అబ్దుల్ రహమాన్, నందకిశోర్, ఏకాంబరి, అనిత, గౌతమ్‌సాయి, సురేందర్, విక్రమ్ వెండి పతకాలు సాధించగా గ్రాండ్ చాంపియన్ షిప్ పోటీల్లో అండర్-12 విభాగంలో రన్నర్స్‌గా నిలిచారని తెలిపారు. ఈ సందర్భంగా పతకాలు సాధించిన విద్యార్థులను హరీశ్‌యాదవ్, జాఫర్, మంజునాథ్, శివరాజ్, ఇంతియాజ్, కురుమూర్తియాదవ్ తదితరులు అభినందించారు.

ప్రతిరోజూ దైవాన్ని పూజించాలి

- తంబిహళ్లి మఠం పీఠాధిపతి విద్యాసింధుమాధవ తీర్థులు

మల్దకల్, డిసెంబర్ 25: ప్రతిరోజూ తమ ఇష్టదైవాన్ని ధ్యానించండంతో ప్రపంచ శాంతితోపాటు ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉంటూ.. అలాగే వర్షాలు కురిసి పాడిపంటలు సమృద్ధిగా పండుతాయని తంబిహళ్లి మాధవ మఠం పీఠాధిపతి విద్యాసింధు మాధవ తీర్థులు అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని లక్ష్మీవేంకటేశ్వర స్వామి ఆలయంలోని శేషదాస నిలయంలో స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మూల విగ్రహాలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులనుద్దేశించి మాట్లాడారు. అనంతరం స్వామివారి తీర్థప్రసాదాలను అందజేశారు. కార్యక్రమంలో ఆలయ చైర్మన్ ప్రహ్లాదరావు, ఈవో సత్యచంద్రారెడ్డి, అర్చకులు మధుసూదన్‌చారి, రవిచారి, భీంసేన్‌చారి, నాగరాజుశర్మ, బాబురావు, వెంకోబరావు, శ్రీధర్‌తోపాటు గద్వాల, మల్దకల్‌కు చెందిన బ్రాహ్మణులు, భక్తులు పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

EMI PLOTS
★EMI Plots in Jadcherla MUDA Approved Layout. గజం: 8,000/- రూ.లకే, 100 పడకల ప్రభుత్వ హాస్పిటల్‌కి అతి చేరువలో, నెలసరి వాయిదా పద్ధతిలో 10,000/- రూ.లకే ప్లాట్లు పొందవచ్చు. స్పాట్ రిజి||. 7780483434.
NT-314492

PLOT FOR SALE
★మహబూబ్‌నగర్ to నాగర్‌కర్నూల్ హైవే ఫేసింగ్ 300 ఎకరాల డిటిసిపి అప్రూవల్ లేఔట్‌లో 99 నెలల EMI ఫెసిలిటీ కలదు. Marketing Executives కావలెను. Cont: 9133399095
NT-320376

ప్రకటన
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

To Book your Classified
4 lines Advt
Rs. 200/-
Only (B/W)
Additional Line
50/- Only
For Advertisement Enquiry
Please Contact...
9182777641
9182777654
9182777794

అమరచింతవేడు కల్లో పాల్గొన్న మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి

కొత్తకోట సియోన్ ఎంబీ చర్చిలో మాట్లాడుతున్న దేవరకద్ర ఎమ్మెల్యే జీఎమ్మార్

ఆత్మకూరులో పాల్గొన్న గిడ్డంగులశాఖ మాజీచైర్ పర్సన్‌ర జనీసాయిచంద్

ఏసు బోధనలు అనుసరించాలి

- ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి
- భక్తిశ్రద్ధలతో క్రిస్మస్ వేడుకలు
- ఆత్మకూర్‌లో వేడుకలకు హాజరైన రాష్ట్ర గిడ్డంగుల శాఖ మాజీ చైర్‌పర్సన్ రజనీసాయిచంద్
- కేక్‌కట్ చేసి క్రైస్తవులకు శుభాకాంక్షలు తెలిపిన ప్రముఖులు
- చర్చిల్లో ప్రత్యేక ప్రార్థనలు, ఆటాపాటలు

బలిగేరలో కేక్‌కట్ చేస్తున్న ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి

గద్వాల/గట్టు, డిసెంబర్ 25: క్రీస్తు బోధనలను ప్రతిఒక్కరూ అనుసరించాలని ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి పేర్కొన్నారు. క్రిస్మస్ పర్వదిం సందర్భంగా జిల్లా కేంద్రంలోని ఎంబీ చర్చిలో ఎమ్మెల్యే ప్రత్యేక ప్రార్థనల అనంతరం కేక్‌కట్ చేశారు. ఈ సందర్భంగా క్రైస్తవులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో గ్రంథాలయ సంస్థ జిల్లా చైర్మన్ రామన్‌గౌడ్, ఎంపీపీ విజయ్‌కుమార్, వైస్ ఎంపీపీ రామకృష్ణనాయుడు, కౌన్సిలర్లు మురళి, మహేశ్, నాయకులు కృష్ణారెడ్డి, ధర్మనాయుడు, వెంకటేశ్ ఉన్నారు. అలాగే గట్టు మండలంలోని మాచర్ల, బలిగేర, గొర్లఖాన్‌దొడ్డి తదితర గ్రామాల్లోని చర్చిల్లో నిర్వహించిన క్రిస్మస్ వేడుకల్లో జెడ్పీచైర్‌పర్సన్ సరిత, ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి వేర్వేరుగా పాల్గొని కేక్ కట్‌చేసి క్రైస్తవులనుద్దేశించి మాట్లాడారు. కార్యక్రమంలో ఎంపీపీ విజయ్‌కుమార్, జెడ్పీటీసీ బాసు శ్యామల, నాయకులు బాసుహనుమంతు, జంబురామన్‌గౌడ్, ఆలీ, ఆనంద్ పాల్గొన్నారు.

ఆత్మకూర్ మండలంలో..

ఆత్మకూరు, డిసెంబర్ 25: మానవాళికి శాంతిమార్గం చూపిన ఏసు బోధనలు అనుసరణీయమని రాష్ట్ర గిడ్డంగుల శాఖ మాజీ చైర్‌పర్సన్ రజనీసాయిచంద్ పేర్కొన్నారు. ఆత్మకూర్ పట్టణంలోని బెత్లెహామ్ ఎంబీ చర్చిలో పాస్టర్ జెర్మియా నేతృత్వంలో క్రిస్మస్ వేడుకలు నిర్వహించారు. గిడ్డంగుల శాఖ మాజీ చైర్‌పర్సన్ రజనీసాయిచందు ముఖ్య అతిథిగా హాజరై క్రిస్మస్ కేకు కట్‌చేసి క్రైస్తవులకు శుభాకాంక్షలు తెలిపారు. సోమవారం మండలం వ్యాప్తంగా క్రిస్మస్ వేడుకలను క్రైస్తవులు ఘనంగా జరుపుకొన్నారు. ఆయా గ్రామాల్లోని చర్చిల్లో ఏసును ప్రత్యేక ప్రార్థనలతో స్మరించుకొన్నారు. పాస్టర్ రెవ జెర్మియా మాట్లాడుతూ.. ప్రేమామయుడైన ఏసుక్రీస్తు ఈ భూమిపై అవతరించిన శుభదినం క్రిస్మస్ పండుగని వివరించారు.

అలంపూర్ మండలంలో..

అలంపూర్, డిసెంబర్ 25: అలంపూర్ పట్టణం, మండలంలో క్రిస్మస్ పర్వదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. చర్చిలను సర్వాంగసుందరంగా అలంకరించారు. మతపెద్దల సమక్షంలో కుటుంబ సమేతంగా చర్చిల్లో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. పట్టణంలోని సంత మార్కెట్ చర్చిలో ఒకరికొకరు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలుపుకొన్నారు. కార్యక్రమంలో సంఘం పెద్దలు యేసేపు, ప్రేమదాసు పాల్గొన్నారు.

మల్దకల్ మండలంలో..

మల్దకల్, డిసెంబర్ 25: మండలకేంద్రంతోపాటు అమరవాయి, పాల్వాయి, మద్దెలబండ, బిజ్వారం, తాటికుంట, విఠలాపురం, ఎల్కూర్ తదితర గ్రామాల్లో సోమవారం క్రిస్మస్ పండుగను క్రైస్తవులు ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో చర్చిలను విద్యుద్దీపాలతో అలంకరించారు. చర్చిల్లో పండుగ సందర్భంగా కొవ్వొత్తులు వెలిగించి పాస్టర్ల ఆధ్వర్యంలో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ రాజారెడ్డి, జెడ్పీటీసీ ప్రభాకర్‌రెడ్డి, సింగిల్ విండో అధ్యక్షుడు తిమ్మారెడ్డి, వైస్ ఎంపీపీ పెద్దవీరన్న చర్చిలకు వెళ్లి క్రైస్తవులకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం కేక్‌లు కట్‌చేసి తినిపించారు.

కొత్తకోటలో దేవరకద్ర ఎమ్మెల్యే జీఎమ్మార్

కొత్తకోట, డిసెంబర్ 25: దయ, శాంతికి మారుపేరు ఏసు అని దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డి అన్నారు. సోమవారం పట్టణంలోని సియోన్, ఎంబీ చర్చిలో నిర్వహించిన క్రిస్మస్ వేడుకలకు హాజరై పండుగ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం వెంకటగిరి ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. బీటీరోడ్డు వేసేందుకు త్వరలో చర్యలు చేపడుతామన్నారు. కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ విశ్వేశ్వర్, అయ్యన్న, ప్రశాంత్, వేముల శ్రీనివాస్‌రెడ్డి, కృష్ణారెడ్డి, మేస్త్రీ శ్రీను, బోయేజ్, నిక్సన్, మిషేక్, మోహన్‌రెడ్డి, భాస్కర్, గొల్లబాబు, శేఖర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఎర్రవల్లి చౌరస్తాలో..

ఎర్రవల్లి చౌరస్తా, డిసెంబర్25: ఎర్రవల్లి మండలంలోని అన్ని గ్రామాల్లో సోమవారం క్రిస్మస్ పండుగను ఘనంగా జరుపుకొన్నారు. ఈ సందర్భంగా ఎర్రవల్లి చౌరస్తాలోని షాలేము మందిరం, సీసీఎస్ బేతేలు ప్రార్థన మందిరాల్లో ప్రత్యేక ప్రార్థలు చేశారు. చర్చి పాస్టర్‌లు సందేశం ఇచ్చారు. చిన్నారులు పాటలుపాడి, నృత్యాలు చేసి అలరించారు.

గద్వాల మండలంలో..

గద్వాలటౌన్, డిసెంబర్ 25: జిల్లా కేంద్రంలోని మోమిన్ మహల్లాలోని ఎంబీ మిస్పా చర్చి, రెండో రైల్వేగేటు సమీపాన ఉన్న కర్మేలు, ఎంబీ వలివా చర్చిలో సోమవారం క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఎంబీ చర్చిలో వేడుకలకు ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన కేక్‌కట్ చేసి క్రిస్మస్ శుభాకాంక్షలు చెప్పారు. అలాగే కర్మేలు, వలివా చర్చిల్లో క్రైస్తవులు అధిక సంఖ్యలో పాల్గొని దేవుడిని వేడుకున్నారు. వేడుకల్లో క్రైస్తవ మతపెద్దలు స్టీఫెన్ అబ్రహం, ఫాస్టర్ బీఆర్ బెన్‌హర్‌రాస్ ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అనంతరం కేక్‌కట్ చేసి క్రీస్తు రాకను ఘనంగా జరుపుకొన్నారు. ఈ సందర్భంగా శుభాకాంక్షలు తెలుపుకున్నారు.

అయిజ మండలంలో..

అయిజ, డిసెంబర్ 25: పట్టణంలోని ఎంబీ చర్చిలో హైదరాబాద్‌కు చెందిన రెవరెండ్ పా స్టర్ బాలు, పాస్టర్ ఐజయ్య క్రైస్తవులు ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అలాగే ఉత్తనూర్, ఉప్పల, పులికల్, మేడికొండ, కొత్తపల్లి, ఉప్పల క్యాంపు, పులికల్ తదితర గ్రామాల్లో క్రిస్మస్ పండుగను క్రైస్తవులు ఘనంగా జరుపుకొన్నారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, పాస్టర్లు, క్రైస్తవులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఇటిక్యాల మండలంలో..

ఇటిక్యాల, డిసెంబర్ 25: క్రైస్తవులు అత్యంత భక్తిశ్రద్ధలతో జరుపుకొనే క్రిస్మస్ పండుగను సోమవారం మండలంలోని గ్రామగ్రామాన ఘనంగా జరుపుకొన్నారు. ఏసుక్రీస్తు జన్మించిన ఈపర్వదినాన ప్రార్థనా మందిరాల్లో ఏసుక్రీస్తు జననంపై పాటలు పాడుతూ గడిపారు. అలాగే పాస్టర్లు దేవుని సందేశం చదివి వినిపించారు. పండుగను పురస్కరించుకొని ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుకొంటూ సంబురాలు చేసుకొన్నారు.

ధరూర్ మండలంలో..

ధరూరు, డిసెంబర్ 25: మండలంలోని ఆయా గ్రామాల్లో క్రిస్మస్ పండుగను క్రైస్తవులు సోమవారం భక్తిశ్రద్ధలతో జరుపుకొన్నారు. ఈ సందర్భంగా ప్రత్యేకమైన క్రిస్మస్ పాటలతో వీధుల్లో తిరుగుతూ ప్రజలలకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపి చాక్లెట్లను పంచిపెట్టారు. అనంతరం చర్చిల్లో ప్రార్థనలు ఆలపించి, చిన్నారులు నృత్యాలు చేసి అలరించారు. ఆయా చర్చిల్లో ఫాదర్లు ప్రత్యేక సందేశాలు వినిపించారు. కార్యక్రమంలో సంఘం పరిచారకులు అబ్రహం, శ్రీను, వెంకటన్న, వివేక్, జాషువా, గోవిందు, శ్యామ్సన్, మహిళలు, చిన్నారులు పాల్గొన్నారు.

పాన్‌గల్ మండలంలో..

పాన్‌గల్, డిసెంబర్ 25: మండలకేంద్రంతోపాటు కేతేపల్లి, వెంగళాయిపల్లిలోని చర్చిల్లో పాస్టర్లు అమర్‌కుమార్, దయామణి ఆధ్వర్యంలో క్రైస్తవులు సోమవారం క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఒకరినొకరు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేస్తూ ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రేమ, ప్రపంచ శాంతికి ఏసుక్రీస్తు సందేశం ఆచరణీయమని తెలిపారు. ఏసుప్రభువు కరుణ, ప్రేమ, దయ అందరిపై ప్రసరించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో ఆయా గ్రామాల క్రైస్తవులు పాల్గొన్నారు.

మదనాపురం మండలంలో..

మదనాపురం, డిసెంబర్ 25: మండల కేంద్రంతోపాటు అజ్జకొల్లు దుప్పల్లి, నర్సింగాపురం, కొన్నూరు, వివిధ గ్రామాల్లో సోమవారం క్రైస్తవులు క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలోని క్రైస్ట్ బాప్టిస్టు చర్చిలో ఎంపీపీ పద్మావతి వెంకట్‌నారాయణ దంపతులు హాజరై చర్చి ఫాదర్‌తో కలిసి కేక్ కట్‌చేసి క్రైస్తవులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ శ్రావణ్‌కుమార్‌రెడ్డి, కో-ఆప్షన్ సభ్యుడు చాంద్‌పాషా, రాములు, మహేశ్‌కుమార్, జగదీశ్, మనోజ్‌కుమార్, చర్చి సభ్యులు, మహిళలు, చిన్నారులు తదితరులు పాల్గొన్నారు.

క్రిస్మస్ వేడుకల్లో మక్తల్ ఎమ్మెల్యే వాకిటి

అమరచింత, డిసెంబర్ 25: మండలకేంద్రంతోపాటు వివిధ గ్రామాల్లో క్రైస్తవులు సోమవారం క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలోని ఎంబీ కార్మెల్ చర్చిలో పాస్టర్ హ్యాపీపాల్ ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకల్లో మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి హాజరై క్రైస్తవులతో కలిసి చర్చిలో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. కార్యక్రమానికి ఎంబీ కార్మెల్ చర్చి అధ్యక్షుడు లెమ్యూల్ అధ్యక్షత వహించిగా.. మున్సిపల్ చైర్‌పర్సన్ మంగమ్మ, కౌన్సిలర్లు లెనిన్, సింధూ, విజయరాములు, నాయకులు నాగరాజుగౌడ్, అయ్యూబ్‌ఖాన్, మహేందర్‌రెడ్డి, అరుణ్‌కుమార్ పాల్గొన్నారు.

వనపర్తి మండలంలో..

వనపర్తి టౌన్, డిసెంబర్ 25: జిల్లా కేంద్రంలోని ఎంబీ ఓలీవ చర్చి, టౌన్ చర్చి, హెబ్రోన్ చర్చి తదితర చర్చిల్లో సోమవారం క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. క్రైస్తవులు నూతన వస్త్రాలు ధరించి చర్చిలకు వెళ్లి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ముందుగా ఆయా చర్చిల్లో ఫాస్టర్స్ క్రిస్మస్ సందేశాన్ని ఇచ్చారు. అనంతరం కేక్ కట్ చేసి వేడుకలను నిర్వహించారు. క్రిస్మస్ జన్మదినాన్ని పురస్కరించుకొని జిల్లా దవాఖానలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ వేడుకలకు బీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి పరంజ్యోతి, క్రైస్తవులు స్టీఫెన్ ప్రకాశ్, యాకోబు, ప్రసాద్, ప్రసాద్, కేశవులు, జయమన్నెం, ప్రజాప్రతినిధులు, చర్చి పాస్టర్స్, క్రైస్తవులు, నాయకులు తదితరులు ఉన్నారు.

పెబ్బేర్ మండలంలో..

పెబ్బేరు, డిసెంబరు 25: కరుణామయుడు, లోకరక్షకుడు ఏసుక్రీస్తు ప్రజల పాపాలను తొలగించేందుకు భూలోకానికి వచ్చాడని దైవ సేవకులు పాస్టర్ ఇమ్మానియేల్ అన్నారు. సోమవారం పెబ్బేరులోని మన్నా ప్రార్థనా మందిరంలో క్రైస్తవులు క్రిస్మస్ వేడుకలను ఘనంగా జరుపుకొన్నారు. ఈ సందర్భంగా చర్చిల్లో ప్రత్యేక ప్రార్థనలు చేశారు.

రాజోళి మండలంలో..

రాజోళి, డిసెంబర్ 25: రాజోళి మండలంలోని ఆయా గ్రామాల్లో సోమవారం క్రిస్మస్ పర్వదినం సందర్భంగా తెల్లవారుజాము నుంచే చర్చిల్లో ప్రత్యేక ప్రార్థనలతో పాస్టర్స్ అనేక కార్యక్రమాలు నిర్వహించారు.

సాతర్ల చర్చిలో కొవ్వొత్తులతో ప్రార్థనలుచేస్తున్న క్రైస్తవ మహిళలు

వనపర్తి ఎంబీ ఓలివా చర్చిలో పాటలు పాడుతున్న యువతులు

ఓటరుగా నమోదు చేసుకోవాలి

పాన్‌గల్, డిసెంబర్ 25: 2024 జనవరి 1 తేదీనాటికి 18 సంవత్సరాలు నిండిన ప్రతిఒక్కరూ జనవరి 5వతేదీలోగా ఓటరుగా నమోదు చేసుకోవాలని డిప్యూటీ తాసీల్దార్ అశోక్ సోమవారం ప్రకటనలో తెలిపారు. ఇప్పటికే ఆయా గ్రామాల బీఎల్‌వోలతో ఓటరు నమోదు ప్రక్రియ కొనసాగుతుందని తెలిపారు.

నాయబ్ తాసీల్దార్‌గా అశోక్

పాన్‌గల్, డిసెంబర్ 25: తాసీల్దార్‌గా అశోక్ బాధ్యతలు స్వీకరించారు. పెద్దమందడి నాయబ్ తాసీల్దార్‌గా పనిచేస్తూ ఇక్కడికి బదిలీ కాగా ఇక్కడ పనిచేస్తున్న నాయబ్ తాసీల్దార్ చక్రపాణి పెద్దమందడికి బదిలీపై వెళ్లారు.

దుప్పట్లు పంపిణీ

అలంపూర్, డిసెంబర్ 25: పట్టణంలోని అభాగ్యులు, అనాథలుకు, యాచకులు, ఎలాంటి ఆధారంలేని ఒంటరి మహిళలకు పట్టణానికి చెందిన దాత గడాలే రాజేశ్ తండ్రి చింతో జీరావు జ్ఞాపకార్థం దుప్పట్లు వితరణ చేయగా.. వివేకానంద యూత్ సొసైటీ సభ్యులు పంపిణీ చేశారు.

నేడు కట్టకింద తిమ్మప్పస్వామి ఉత్సవాలు

తిమ్మప్పస్వామి మూలవిరాట్

అయిజ, డిసెంబర్ 25: కొలిచేవారికి కొంగుబంగారంగా విలసిల్లుతున్న స్వయంభూ కట్టకింద తిమ్మప్పస్వామి భక్తులతో నిత్యం పూజలందుకుంటున్నాడు. జిల్లాలో ప్రసిద్ధిగాంచిన పుణ్యక్షేత్రం మల్దకల్‌లో నిర్వహించే తిమ్మప్పస్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా రథోత్సవంనాడు అయిజ పట్టణానికి సమీపంలో స్వయంభువుగా వెలిసిన కట్టకింద తిమ్మప్ప(వేంకటేశ్వర స్వామి) ఆలయంలో ఉత్సవాలు నిర్వహించడం ఆనవాయితీగా వస్తున్నది. మంగళవారం ఉదయం ఆలయంలో తిమ్మప్ప స్వామికి అభిషేకం, పుష్పాలంకరణ, అర్చనలు నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా భక్తులు కొత్తకుండలో కొత్త ధాన్యం, బెల్లంతో వండిన భోజనాన్ని తిమ్మప్పస్వామికి నైవేద్యంగా సమర్పిస్తారు. ఈ సందర్భంగా దేవస్థాన ప్రాంగణంలో జాతర వాతావరణం నెలకొంది. అనంతరం మల్దకల్‌లో నిర్వహించే బ్రహ్మోత్సవాల్లో భాగంగా నిర్వహించే రథోత్సవానికి భక్తులు తరలివెళ్లనున్నారు. భక్తులు దాసంగాలు పెట్టేందుకు వీలుగా దేవస్థాన కమిటీ అన్ని సౌకర్యాలు కల్పించింది. అయిజ మున్సిపాలిటీతోపాటు బింగిదొడ్డి, పర్ధీపురం, తుపత్రాల తదితర గ్రామాల భక్తులు దాసంగాలు పెట్టి మొక్కులు చెల్లించుకోనున్నారు. ఈ సందర్భంగా ఆలయ ప్రాంగణం భక్తులతో కిక్కిరిసిపోనుంది.

వైభవంగా తెప్పోత్సవం

మల్దకల్, డిసెంబర్ 25: మల్దకల్‌లో స్వయంభువుగా వెలిసిన లక్ష్మీవేంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా సోమవారం రాత్రి స్వామివారి పుష్కరిణిలో తెప్పోత్సవం వైభవంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జెడ్పీ చైర్ పర్సన్ సరిత హాజరయ్యారు. .ఆనంతరం ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. వీరికి ఆలయ చైర్మన్ ప్రహ్లాదరావు, ఈవో సత్యచంద్రారెడ్డి స్వామివారి శేషవస్త్రంతో సత్కరించారు. ఆలయం నుంచి శేషవాహనంపై ఉత్సవ విగ్రహాలను ఊరేగిస్తూ పుష్కరిణిదాకా తీసుకొచ్చారు. అక్కడ ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన హంసవాహనంపై పుష్కరిణిలో తెప్పోత్సవం నిర్వహించారు. పుష్కరిణిలో ప్రదక్షిణలు చేస్తుండగా కోనేరు ఆవరణ గోవింద నామంతో మారుమోగింది. అనంతరం ఉత్సవ విగ్రహాలను శేషవాహనంపై దశమికట్ట వరకు ఊరేగించారు.

పుష్కరిణిలో హంస వాహనంపైవిహ రిస్తున్న స్వామివారు

రామాలయంలో చోరీ

చిన్నంబావి, డిసెంబర్ 25: మండలంలోని దగడపల్లి గ్రామ రామాలయంలో ఆదివారం చోరీ జరిగింది. ఎస్సై కృష్ణా ఓబుల్‌రెడ్డి కథ నం ప్రకారం దగడపల్లి గ్రామ రామాలయంలో ఆదివారం అర్ధరాత్రి గుర్తు తెలియని దుండగులు చొరపడి గర్భగుడిలోని రామ, లక్ష్మణ, ఆంజన